ప్రజా వాణికి 49 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు

నాగర్‌కర్నూల్, నవంబర్ 4 : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజా సమస్యలపై 49 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు నీతారామారావు, దేవసహాయం స్వీకరించారు. పరిష్కారానికి ఆయా ప్రాంతాల సంబంధిత అధికారులకు సూచించారు. వచ్చిన ఫిర్యాదుల్లో 21 ఫిర్యాదులు ధరణికి సంబంధించినవి కాగా, 17 ఫిర్యాదులు రెవెన్యూ, డీపీవోకు సంబంధించి 3 ఫిర్యాదులు ఎంప్లాయిమెంట్‌కు సంబంధించి 2 ఫిర్యాదులు, డీఈవోకు సంబంధించి 2, డీఏవో, డీఆర్‌డీఏవో, డీడీసీవో శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులు పరిశీలన చేసి ఫిర్యాదుదారుడికి సూచనలు, సలహాలు ఇస్తూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఓబులేసు, ఏవో చంద్రశేఖర్, పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయానికి 13 ఫిర్యాదులు

వినతులను స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

నాగర్‌కర్నూల్, నవంబర్ 4 : సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి 13 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల్లో న్యాయం చేయాలంటూ 3, భూమి పంచాయతీకి సంబంధించి 9, భార్యభర్తల మధ్య ఘర్షణకు సంబంధించి ఒక ఫిర్యాదు అందాయి. ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు.

భారతరాజ్యాంగం ప్రకారం 14వ నిబంధన చట్టం ముందు అందరూ సమానులేనని, ప్రతిఒక్కరూ గ్రామాల్లో నేటికీ కొనసాగుతున్న మూఢనమ్మకాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి తెలకపల్లి మండలంలోని తాళ్ళపల్లిలో న్యాయసలహాలు, సైబర్ క్రైమ్ అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టాన్ని అతిక్రమించరాదని సూచించారు. గ్రామాలలో విపరీతమైన మూఢనమ్మకాల వల్ల కుటుంబాల్లో క్షణికావేశాలతో తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో సీ.ఐ కనకయ్య, ఎస్సై నరేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ మందులు విక్రయిస్తే చర్యలు

- జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ విశ్వంత్‌రెడ్డి

తిమ్మాజిపేట, నవంబర్ 4 : మండల కేంద్రంలో మెడికల్ షాపులను నాగర్‌కర్నూల్ జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ విశ్వంత్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మందుల వివరాలు, వాటి నాణ్యత, కంపెనీల వివరాలను సేకరించారు. కొన్ని శాంపిళ్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మందులు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో కొందరు ఆర్ఎంపీ వైద్యులు, తమ క్లినిక్‌లో మందులు విక్రయిస్తున్నారన్న సమాచారం ఉందని, ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇలా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై తమకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని అనుమతులు ఉన్నవారే మందులు విక్రయించాలన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

నాగర్‌కర్నూల్, నవంబర్ 4 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని 18,19వ వార్డుల్లో రూ.1 కోటి 20 లక్షలతో ఐదు చోట్ల కొత్తగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంజూరైన నిధులతో రెండు వార్డుల్లో ఐదు ప్రాంతాల్లో 1400 మీటర్ల పొడవునా కొత్తగా సీసీ రోడ్లను వేస్తున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కా రాజ్‌కుమార్‌రెడ్డి, బచ్చన్న, కావలి శ్రీనివాసులు, హరీశ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరాలయ పల్లకీసేవలో జడ్జి

పల్లకీసేవలో పాల్గొన్న మున్సిఫ్ జడ్జి

అచ్చంపేట రూరల్, నవంబర్ 4 : కార్తీక మాస సోమవారం సందర్భంగా ఉమామహేశ్వరాలయంలో జరిగిన స్వామివారి పల్లకీసేవలో అచ్చంపేట మున్సిఫ్‌కోర్టు జడ్జి విజయకుమార్ ఉపాధ్యాయ కుటుంబ సమేతంగా ఆలయంలో సాయంత్రం జరిగిన పల్లకీసేవలో పాల్గొన్నట్లు ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి తెలిపారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు భజన చేస్తూ స్వామి పల్లకి సేవను కొనసాగించారు. కార్తీకమాసం ఆరంభం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, అచ్చంపేట పరిధిలోని 293 సర్వే నంబర్ గల భూమి విస్తీర్ణం ఎ. 4.32గుం. పట్టాదారైన యూసేఫ్ పంతులు పాస్టర్ గారికి ప్రభుసేవ నిమిత్తం అసైన్ చేయడం జరిగినది. ఇట్టి భూమిని రక్షించుటకు సుమారు 12 సం.లు పవర్ ఆఫ్ అటార్నీగా ఉండి శ్రమించి సేకరించిన వివిధ డాక్యుమెంట్లలోని ముఖ్యమైన, వాస్తవమైన సమాచారం ప్రకారం పాస్టర్ గారైన యూసేఫ్ పంతులు జీవితాంతం పాస్టర్‌గా ఉండి ప్రభుసేవకు అంకితమై శేషజీవితాన్ని అచ్చంపేటలో గడిపి, తేది 11.09.1964 నాడు మహారాష్ట్రలోని పర్భని జిల్లాలోని పూర్లలో స్వర్గస్తులవడం జరిగినది. పాస్టర్ గారు ఇట్టి భూమిపై ఎలాంటి లావాదావీలు చేయకపోగా, మిలటరీ సర్వీస్ కూడా చేయలేదని ఆర్డీఓ ప్రొసీడింగ్ ఇ/608/2007 తేది: 06.06.2007 ప్రకారం ఎంక్వయిరీలో తేలినది. ఇట్టి విషయాన్ని వివిధ క్రిస్టియన్ మత సంస్థలు కూడా ధృవపరచడం జరిగినది. అన్ని సంశయాలను నివృత్తిచేస్తూ డిఫెన్స్ సెక్టార్‌కు సంబంధించిన సైనిక్‌బోర్డు యూసఫ్ పంతులు పాస్టర్ గారు మాజీ సైనికుడగా చేసినట్లు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేవని తేల్చడం జరిగింది. అతి త్వరలో ఇట్టి భూమిపై హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంలో సంబంధిత నోటీసులను బట్టి ఇట్టి సమాచారాన్ని సైనిక్‌బోర్డు స్వయంగా ప్రదర్శించడం జరుగుతుంది.

ఐతే ఇట్టి భూమికి సంబంధించిన ప్రతీ డాక్యుమెంటును సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా గోప్యంగా ఉంచడం వలన రాష్ట్ర సమాచార కమిషనర్‌లో సెక్షన్ 19(3) క్రింద అప్పీల్ నం. 3543/సిఐసి/2008 అప్పీల్యాంట్ శంకుతలపాల్ తరఫున అథరైజేషన్‌తో ప్రతీ సెషన్‌ను నేను హాజరై సర్వే నం. 293 సంబంధించిన సంపూర్ణ సమాచారం అతి కష్టంతో లాగడం జరిగినది. ఐతే 1989-90లో 293 సర్వే నం. భూమిని మాజీ సైనికుడైన పట్టాదారు యూసేఫ్ పంతులు పోకల మధుసూదన్‌కు అమ్మినాడని అచ్చంపేట తహసిల్దార్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు లెటర్ నం. ఎ/2504/05 తేది: 26.06.2005 ద్వారా రిపోర్టు పంపడం జరిగినది. 11.09.1964లో చనిపోయిన యూసేఫ్ పంతులు పాస్టర్ గారు 1989-90 లో భూమి ఏవిధంగా అమ్మినాడని ఇట్టి విరుద్ధమైన మరియు గందరగోళమైన (Contradictory and consusion statement) సమచారం ఇచ్చినందుకు తనపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపడుతూ రూ. 25,000ల పెనాలిటీ ఎందుకు వేయరాదో తెలపాలని అచ్చంపేట తహసిల్దారుకు చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్ షోకాజ్ నోటీసులు తేది 03.10.2008 నాడు జారీచేయడం జరిగినది. ఐతే 05.12.2008 నాడు తహసిల్దారు చీఫ్ కమిషనర్ ముందు హాజరై యూసఫ్ పంతులుగారు స్వయంగా 293 సర్వే నం. భూమిని పోకల మధుకు అమ్మిన దాఖలాలు గానీ, మాజీ సైనికుడుగా ఉండబట్టి భూమి అసైన్ అయినట్లుగానీ, మా వద్ద ఎలాంటి ఆధారాలు లేవని ఇట్టి గందరగోళమైన సమాచారం ఇవ్వడంలో తన పాత్ర ఏమాత్రం లేనందున తనపై పంపిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకొని క్రిమినల్ చర్య నుంచి మినహాయించాలని కమిషనర్ ముందు ప్రార్థించడం జరిగినది. తహసిల్దారు సర్వే నం. 293కు సంబంధించిన సేల్ డీడ్ సమర్పించక పోవడంతో చీఫ్ కమిషనర్ ఇట్టి చర్యను చాలా తీవ్రంగా తీసుకొని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇట్టి సమాచారాన్ని 15 రోజుల లోపులో కమిషన్ ముందు సమర్పించాలని లెటర్ నం. 2776/సిఐసి/2009 తేది: 23.12.2009 ద్వారా ఆదేశించడం జరిగినది. గోప్యంగా ఉంచబడిన సేల్ డీడ్ కాపీని జిల్లా జాయింట్ కలెక్టర్ తప్పని పరిస్థితులలో చీఫ్ కమిషనర్ కోర్టులో సమర్పించడం జరిగినది. ఇట్టి సేల్ డీడ్‌ను చాలా నిశితంగా పరిశీలించి చూచిన గౌరవ చీఫ్ కమిషనర్ చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తూ ఇట్టి డాక్యుమెంట్‌కు సంబంధిత హైకోర్టు ద్వారా చాలా లోతు పరిశీలనకు పంపవలసిన అంశమని (Deep scaning related to Verification of Genuinity of Non-Judicial Stamp Papers and excution of document by executants) వ్యాఖ్యానించడం జరిగినది. ఇట్టి భూమి 293 సర్వే నం.పై ప్రముఖ క్రిస్టియన్ చారిటబుల్ మిషనరీ ద్వారా వేయబోయే ప్రజాప్రయోజనాల వాజ్యంలో (Public interest litigation) ఇట్టి విషయం పై గౌరవ హైకోర్టు ద్వారా చాలా నిశిత పరిశీలన చేయబడుతుంది. ఇట్టి ప్రాసెస్‌లో భాగంగా జిల్లా రిజిస్ట్రార్ స్టాంప్స్ & రిజిస్ట్రేషన్స్ ద్వారా సేల్ డీడ్ నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్స్ వాస్తవికత (Genuinity) పైన జిల్లా రిజిస్ట్రార్ యొక్క రిపోర్టును హైకోర్టుకు సబ్‌మిట్ చేయడం జరుగుతుంది.

అయితే పైన తెలిపిన మొత్తం విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి డబ్ల్యూపి 3739/2010లో గౌరవ హైకోర్టు ఇట్టి భూమిపై రీ-ఎంక్వయిరీ చేయాలని కలెక్టర్‌ను ఆదేశిస్తూ ఆర్డరు పాస్ చేయడం జరిగినది. ఇట్టి ఎంక్వయిరీ ప్రొసీడింగ్‌ను జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత రెవెన్యూ అధికారులు చాలా రహస్యంగా ఉంచి తిరిగి యథాతథంగా మొత్తం భూమిని అన్యాక్రాంతదిశలో ప్రోత్సహించుచున్నందున తక్షణమే జిల్లా కలెక్టర్‌పై ఇన్‌ఫర్మేషన్ కమిషన్‌లో కంప్లెంట్ నం. 6638/ఎస్ఐసి-2/సి/2024 తేది: 08.10.2024 దాఖలు చేయడం జరిగినది. ఇట్టి రహస్యంగా ఉంచబడిన ప్రొసీడింగ్స్ బహిర్గతంపరచి సంబంధిత అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని విన్నవించుకోవడం జరిగింది. ఇట్టి విషయములో సంబంధిత రెవెన్యూ అధికారులపై హైకోర్టులో కూడా తీవ్రచర్యలు తీసుకోబడును.

ఇట్టి ప్రభుసేవకు సంబంధించిన భూమి విషయంలో వెంటనే మేల్కొని దీనికి సంబంధించిన వారసులు 15 రోజుల లోపుగా హైకోర్టులో కాంట్రస్ట్ చేయగలరని హెచ్చరించుచున్నాను. లేనిచో వీరంతా ఎదుటి పార్టీతో ఖచ్చితంగా కుమ్మక్కైన దుశ్చర్యగా భావించి జాతీయ స్థాయిలోని ప్రముఖ క్రిస్టియన్ విషనరీ ఆఫ్ చారిటీసను వరుస క్రమంగా అహ్వానించి మా వద్ద ఉన్న సమగ్రమైన, సంక్షిప్తమైన ఈ భూమికి సంబంధించిన సమస్త రికార్డులను అప్పగించి హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం (Public interest litigation) ద్వారా ఇట్టి ప్రభుసేవ మరియు ప్రజాహితం కొరకు సంబంధించిన పవిత్రమైన భూమిని నిర్దాక్షిణ్యంగా రక్షించుకోవడం జరుగుతుంది. కాబట్టి ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు చేసినా అతిక్రమణ నష్టపోతారని సమస్త ప్రజానీకానికి హెచ్చరించుచున్నాము. ఇట్టి కేసు పూర్తిగా ప్రజా ప్రయోజనాల వాజ్యంగా (Public interest litigation) రుపుదిద్దుకుంటున్నందున అతి జాగ్రత్తవహించి ఎలాంటి లావాదేవీలు చేయకూడదని ఇంకొకసారి హెచ్చరించుచున్నాము. ఇది కేవలం ప్రభుసేవ మరియు ప్రజా ప్రయోజనాలకు సంబంధించి ఇచ్చిన ప్రకటన మాత్రమే అని గ్రహించుకోగలరు. ఇట్టి ప్రభుసేవ ప్రజాశ్రేయస్సు మరియు ప్రజాహితం కొరకు సంబంధించిన భూమిని రక్షించుకొనుట విషయంలో ప్రతి పౌరుని బాధ్యత మరియు ముఖ్యంగా అచ్చంపేటకు సంబంధించిన వారి బాధ్యత ఇమిడి ఉంది.

సయ్యద్ అసదుల్లా, నడింపల్లి గ్రామము, అచ్చంపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, సెల్: 7893210319

బిల్లులు ఇచ్చేంతవరకు పోరాడుతాం

- సెక్రటరేట్ ముట్టడికి వెళ్తున్న మాజీసర్పంచ్‌ల అరెస్టు

నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

నాగర్‌కర్నూల్, నవంబర్ 4 : జిల్లా కేంద్రం నుంచి సెక్రటరేట్‌కు వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను సోమవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు హైదరాబాద్‌కు వెళ్తుండగా ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను పోలీసులు భగ్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరగా స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. ఇప్పటికే మాజీ సర్పంచులు అప్పులు చేసుకొని పనులు చేయడంతో తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఉదయం 5.30 గంటలకే ఇండ్ల వద్దకు వచ్చిన స్టేషన్‌లో నిర్బంధించడంపై మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నల్లవెల్లి మాజీ సర్పంచులు సుధాకర్‌రెడ్డి, వనపట్ల మాజీ సర్పంచ్ రజిత మన్యపురెడ్డి, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ రాము, గన్యాగుల మాజీ సర్పంచ్ భర్త శివుడు, అవురాసిపల్లి సర్పంచ్ శేఖర్, గుడిపల్లి మాజీసర్పంచ్ స్వామి, శ్రీపురం మాజీ సర్పంచ్ నిరంజన్, నర్సాయిపల్లి సర్పంచ్ వసుమతి రామకృష్ణారెడ్డిలు ఉన్నారు.

బీఆర్ఎస్ మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

తిమ్మాజిపేట, నవంబర్ 4 : పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలంటూ హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌లు సోమవారం తలపెట్టిన ధర్నాకు వెళ్లేందుకు సిద్ధమైన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అదుపులోకి తీసుకున్న వారిలో వేణుగోపాల్‌గౌడ్, హర్యా నాయక్, రవినాయక్, రమేశ్, హుస్సేని ఉన్నారు.

తొలగించిన టీచర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

కోడేరు, నవంబర్ 4 : కోడేరులోని మోడల్ పాఠశాలలో విధులనుంచి తొలగించిన హిందీ ఉపాధ్యాయురాలును తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి రాజేశ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్స్‌పాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేత

కోడేరు నవంబర్ 4 : మండలంలోని పసుల యూపీఎస్ కొండ్రావుపల్లి ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో భాస్కర్ శర్మ నియామక పత్రాకలను అందజేశారు. కార్యక్రమంలో నాగేంద్రం, నాజ్యనాయక్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలి

- డీఈవో గోవిందరాజు

క్రీడాకారులు, పీడీ, పీఈటీలతో డీఈవో గోవిందరాజు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 4 : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటాలని డీఈవో గోవిందరాజు అన్నారు. సోమవారం మండలంలోని తోటపల్లిలో జెడ్పీఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం విష్ణుమూర్తి పీడీ పురన్‌చంద్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాల బాలికల ఎస్జీఎఫ్ అండర్-17 ఖోఖో టోర్నమెంట్ సెలక్షన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. తోటపల్లిలో జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించడంపై పీడీని అభినందించారు. ఈ సందర్భంగా దాతలను పీడీ, పీఈటీలు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ పాండు, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి డివిజన్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేశ్, సుభాషిణి, స్వరూప, మల్లయ్య, వెంకటయ్య, లక్ష్మి, ప్రకాశ్, పీడీలు మోహన్, డాక్యా, మోహన్, పీఈటీ రమేశ్ తదితరులు ఉన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

వంగూరులో ఏపీఎం చంద్రయ్యకు వినతిపత్రాన్ని అందజేస్తున్న వీవోఏలు

వెల్దండ ఐకేపీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వీవోఏలు

- ఎంఎంఎస్ ఎదుట వీవోఏల నిరసన

వంగూరు, నవంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీవోఏల జిల్లా కమిటీ సభ్యుడు రామ స్వామి డిమాండ్ చేశారు. వివిధ సమస్యల సాధనపై సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం ఎదుట వీవోఏల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభయహస్తం డబ్బులు ఇస్తామని అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అసెంబ్లీలో ప్రకటించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయడం లేదన్నారు. స్త్రీనిధి ద్వారా గ్రామాల్లో మహిళాసంఘాల సభ్యులకు కోట్లల్లో రుణాలు ఇచ్చి వాటిని వీవోఏలు రికవరీ చేసి తిరిగి చెల్లిస్తుంటే ఇన్సెంటివ్ మాత్రం ఏపీఎం, సీసీలకు ఇవ్వడం దారుణమన్నారు. గ్రామాల్లో సంఘాల ఓవర్‌డ్యూ పేరుతో వీవోఏలకు అన్యాయం చేసి ఏపీఎం, సీసీలకు న్యాయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో పని చేస్తున్న వీవోఏలకు రూ.20వేల కనీసవేతనం అమలు చేయడమే కాకుండా వారికి రూ.20లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏపీఎం చంద్రయ్యకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జంగయ్యతో పాటు వీవోఏలు రాజేందర్, లక్ష్మక్క, సువర్ణ, దివ్య, రూపిని, బాల స్వామి, విమలమ్మ, శ్రీదేవి, శివలీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

పెంట్లవెల్లి, నవంబర్ 4 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్న సమస్యలు పరిష్కారం కాలేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సమాఖ్య కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఎం మంతమ్మకు అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ, వీవోఏ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో...

వెల్దండ, నవంబర్ 4 : ఐకేపీలో పనిచేసే వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదుట వీవోఏలు ధర్నా నిర్వహించారు. డిమాండ్లు నెరవేర్చాలని ఏపీఎం రాములుకు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో వీవోఏలు వసంత, జహేదా, సాయిప్రసన్న, అలివేలు, జ్యోతి , మంజుల ఉన్నారు.



పెంట్లవెల్లిలో ధర్నా నిర్వహిస్తున్న ఐకేపీ వీవోఏలు

యువతి అదృశ్యం

తిమ్మాజిపేట, నవంబర్ 4 : మండలంలోని మారేపల్లిలో ఓ యువతి అదృశ్యం అయినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు గ్రామానికి చెందిన యువతి (20) ఆదివారం మధ్యాహ్నం ఇంటినుంచి బంధువుల ఇంటి వద్దకు కుట్టుమిషన్ కోసం వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిందని, మళ్లీ తిరిగి ఇంటికి రాలేదని ఎస్సై తెలిపారు. తల్లిదండ్రులు బంధువులు, తెలిసిన వారి ఇంటి వద్ద వెతికినా ఫలితం లేక పోకడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మర్రిపల్లిలో వైద్యశిబిరం

ఉప్పునుంతల, నవంబర్ 4 : మండలంలోని మర్రిపల్లిలో గత మూడు రోజులనుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్ సోమవారం తెలిపారు. వైద్యాధికారిణి స్వప్న ఆధ్వర్యంలో ఫీవర్‌తో బాధపడుతున్న రోగులకు వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన శశివర్ధన్ వైరల్ ఫీవర్‌తో మృతిచెందినట్లు ఆయన వెల్లడించారు. క్యాంప్‌లో ఎటువంటి డెంగ్యూ అనుమానిత కేసులు నమోదు కాలేదన్నారు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు

అచ్చంపేట రూరల్, నవంబర్ 4 : కోతులు దాడి చేయడంతో వృద్ధురాలు గాయపడిన ఘటన హాజీపూర్‌లో చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన వృద్ధురాలు దాసర్ల నాగమ్మ(70) తనఇంటి వద్ద ఉండగా.. సోమవారం ఒక్కసారిగా కోతుల గుంపు ఆమెపై దాడి చేశాయి. ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబీకులు అచ్చంపేట దవాఖానకు తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి జిల్లా దవాఖానకు తరలించారు.

కళాఉత్సవ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 4 : సమగ్రశిక్షక్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కళా ఉత్సవ్-2024 పోటీల్లో తెలకపల్లి శాంతినికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ హైదరాబాద్‌లో ఈనెల 1, 2 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో పదో తరగతికి చెందిన వినోద్‌కుమార్, భరత్, అజయ్‌గౌడ్, 9వతరగతికి చెందిన చరణ్‌తేజ్, జశ్వంత్‌రెడ్డి పాల్గొని ముకాభినయం విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం దక్కించుకున్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ సురేందర్‌రావు, ఇంద్రకుమార్, ప్రిన్సిపాల్ దీపా అభినందించారు.

శ్రీశైలంలో భక్తుల సందడి

దర్శనానికి వెళ్తున్న భక్తులు

వేలాదిగా తరలివచ్చిన భక్తులు

శ్రీశైలం, నవంబర్ 4 : శ